PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 88 | 01 బుధవారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## 20 లక్షల మార్క్ దాటిన 'ఇంటింటికీ తెలుగు దేశం -2026'... నారా లోకేశ్ హర్షం





- ఏపీలో ఎనిమిదో రోజుకు చేరిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం
- సోమవారం ఒక్కరోజే 3 లక్షలకు పైగా కుటుంబాలను కలిసిన టీడీపీ శ్రేణులు
- రెండేళ్ల పాలన విజయాలను ప్రజలకు వివరిస్తున్న నేతలు
- క్షేత్రస్థాయిలో లభిస్తున్న ఆదరణపై నారా లోకేశ్ సంతృప్తి
- కార్యకర్తలను, నాయకులకు అభినందనలు

02

# డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం

**డేటా ఆధారిత నిర్ణయాలపై సమీక్ష అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు**



అమరావతి,ఆగస్ట్3( ప్రజా సీమ ):

అన్ని శాఖల్లో డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌టీజీఎస్‌లో డేటా ఆధారిత నిర్ణయాలపై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డేటా డ్రివెన్ మేకింగ్ డెసిషన్‌పై అధికారులకు సీఎం మార్గనిర్దేశర చేశారు. సీఎం సమీక్షకు ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఐటీ, ఆర్‌టీజీఎస్, వ్యవసాయం, మున్సిపల్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్‌టీజీ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా, సులభంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలతో డేటా వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. ఆయా శాఖల వారీగా డేటా సమన్వయంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఇకపోతే కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి సకాలంలో పన్నుల వాటా కేటాయిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.

...మిగతా 2 లో...



## ఎపి రైతులకు ప్రభుత్వం శుభవార్త

- ఖరీఫ్ పంటల బీమా గడువు పొడిగింపు


అమరావతి,ఆగస్ట్3( ప్రజా సీమ):

రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఖరీఫ్ పంటల బీమా గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఖరీఫ్ పంటలకు బీమా నమోదు గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు స్పష్టం చేసింది. జులై 31వ తేదీతో ముగియాల్సిన గడువుకు మరో 15 రోజులపాటు అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, వర్షాభావం వల్ల పంట నష్టాలకు బీమా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

...మిగతా 2 లో...

## జార్ఖండ్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్...

- సమగ్ర విచారణ జరపాలంటూ విద్యార్థుల డిమాండ్
- నిరాహారదీక్షకు దిగిన విద్యార్థులు..మద్దతుగా ఆందోళన
- ఆందోళనకు మద్దతు తెలిపన కాక్రోచ్ నేత అభిజిత్ దీప్కే



రాంచీ,ఆగస్ట్3( ప్రజా సీమ ):

నీట్ పేపర్ లీక్ నిరసనలతో కొన్నిరోజుల క్రితం దేశ రాజధాని దిల్లీ ఉద్రిక్తంగా మారగా.. ఇప్పుడు ఝార్ఖండ్‌లో అదే పరిస్థితి కనిపిస్తోంది. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకలు చోటుచేసుకున్నాయని రాజధాని నగరం రాంచీలో ప్రారంభమైన ఆందోళనలు ఉధృతంగా మారాయి. నియామక పరీక్షను రద్దు చేయాలని, ఆ ఆరోపణలపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని, నియామక వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ విద్యార్థి నాయకుడు దేవేంద్రనాథ్ మహతో ఆదివారం జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ ఆందోళనలకు కాక్రోచ్ జనతాపార్టీ మద్దతు ప్రకటించింది. జేపీఎస్‌సీ పరీక్ష ఫలితాలు గతనెల విడుదలయ్యాయి. తర్వాత ముఖ్యమంత్రిని కలిసి, పేపర్ లీక్‌పై ఆధారాలను సమర్పించాం. కొన్నివారాలుగా నిరసనలు జరుగుతున్నా.. విద్యార్థుల ఆందోళనలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం, జేపీఎస్‌సీ తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైంది. దాంతో విద్యార్థులు నిరుత్సాహానికి గురవుతున్నారు. వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు, మా పోరాటాన్ని ఉధృతం చేసేందుకు నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నాను.

## పొగాకు రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి పెమ్మసాని

- పొగాకు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూత
- రైతుకు రూ. 50,000 వడ్డీలేని రుణం ప్రకటించిన కేంద్రం
- లో, ఆఫ్-స్టైల్ రకాలకు కేజీకి రూ. 10 రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకం
- వివిధ రకాల పొగాకుకు కనీస కొనుగోలు ధరల ఖరారు



పొగాకు రైతులకు ఊరటనిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాయి. ఈ వివరాలను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు.

...మిగతా 2 లో...

## ఎపిలో పలు జిల్లాలకు భారీ వర్ష హెచ్చరిక

అమరావతి,ఆగస్ట్3( ప్రజా సీమ):

ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగుపాటుతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే విజయనగరం, విశాఖపట్నం, అల్లూరిసీతారామరాజు, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆరెంజ్ అలర్ట్ జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వానలు పడతాయని వెల్లడించారు. అరకు, చింతపల్లె, నర్సీపట్నంలో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపారు. యలమంచిలి, అనకాపల్లి, విశాఖపట్నం పరిసరాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం, మన్యం, కాకినాడకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు చేశారు. ఏలూరు, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వెల్లడించారు. ఎల్లో అలర్ట్ జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన వానలు కురుస్తాయని తెలిపారు. ఉరుములు, పిడుగులు పడే సమయంలో ప్రజలు చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు గడువు ప్రకారం పూర్తి కావాలి

- ఐకానిక్ భవానాల నిర్మాణ పనులు పురోగతిపై నారాయణ సమీక్షా సమావేశం
- నిర్మాణాలు ఏయే దశల్లో ఉన్నాయో అధికారుల నుంచి తెలుసుకున్న నారాయణ
- వర్షాల కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్న మంత్రి



రాజధాని అమరావతి పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఆర్‌డీఏ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో కలిసి పనుల తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించారు.

...మిగతా 2 లో...

## లాల్‌దర్వాజ బోనాలకు అన్ని ఏర్పాట్లు

- జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్3( ప్రజా సీమ ):

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని, జోగినిలకు అధికారిక గుర్తింపు కల్పించే అంశంపై సంబంధిత మంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## మహంకాళి ఆలయం వద్ద జోగినిలకు అవమానం

- జోగినిలను అడ్డుకోవడంపై ఆలయం ముందు ఆందోళన
- ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డ జోగిని శ్యామల



హైదరాబాద్,ఆగస్ట్3( ప్రజా సీమ ):

ఉజ్జయిని మహంకాళి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యంపై జోగిని శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరం వచ్చినప్పుడే జోగినిలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటుందని ధ్వజమెత్తారు. బోనాల సందర్భంగా జోగినిలకు కనీస ఏర్పాట్లు కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆలయ సిబ్బంది జోగినిలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అత్యుత్సాహం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని జోగిని శ్యామల ఆగ్రహించారు. ఉదయం నుంచే గేట్ల వద్ద పోలీసులు జోగినిలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా జోగినిలను అవమానించారని దుయ్యబట్టారు. ఆలయ కమిటీ జోగినిలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

...మిగతా 2 లో...

# సంపాదకీయం

## హామీలను మోసగిస్తున్న పాలకులు !

తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తోంది. ప్రధాన సమస్యలపై ఇప్పటికీ స్పష్టత లేకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ముఖ్యంగా ధరణి విషయంలో ఎన్నో చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటికీ దీనిపై స్పష్టత లేదు. ఎన్ని భూములు అన్యాకాంత్రం అయ్యాయో తెలియదు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్య తీసుకోలేదు. దేవాదాయ భూములు తెలంగాణలో వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. కొందరు దౌర్జన్యంగా అవి పట్టాలు చేయించుకుని, రైతుభరోసా కూడా పొందు తున్నారు. ఈ భూములను స్వాధీనం చేసుకోవడంలో గత కెసిఆర్ ప్రభుత్వం, రేవంత్ ప్రభుత్వం కూడా విఫలమయ్యింది. మంత్రి కొండా సురేఖ ఉత్సవ విగ్రహంలా తయారయ్యారన్న విమర్శలు ఉన్నాయి. ఎపిలో కూడా ఇలాంటి భూములపై చంద్ర బాబు ఒక్కమాటా మాట్లాడడం లేదు. ఇకపోతే కాళేశ్వరంపై విమర్శలు తప్ప ఉన్న ప్రాజెక్టును ఉపయోగించుకునే ఆలోచన చేయడంలేదు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లపై గందరోగళం జరుగు తోంది. దీనిని సజావుగా పరిష్కరించడం లేదు. కోర్టుల్లో కేసులు కూడా దాఖలు అయ్యాయి. జర్నలిస్టులు ఇంటిస్థలాలు, ఆరోగ్య కార్డులు ఊసే లేదు. ఇప్పటికే ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేటాయించిన 70 ఎకరాల భూమిని కాజేసే కుట్రలు మొదల య్యాయి. సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపి, వేలకోట్ల విలువ చేసే భూమిని లాగేసుకుని, జర్నలిస్టులకు మొడిచేయి చూపేందుకు రంగం సిద్దం చేశారు. ఇందులో కొందరు జర్నలిస్టుల పాత్రకూడా ఉంది. జర్నలిస్టులకు అన్యాయం చేయడంలో టిడిపి ప్రభుత్వం, జగన్ ప్రభుత్వం కూడా ఎపిలో ఇదే తరహా పోకడలు సాగించింది. ఇక అన్నింటికన్నా పెద్ద సమస్య నిరుద్యోగ సమస్య. మొన్నటికి మొన్న ఢిల్లీలో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు మద్దతు తెలిపిన రాహుల్, రేవంత్ రెడ్డిలు తెలంగాణ నిరుద్యోగుల ఆందో ళనలకు మాత్రం సమాధానం చెప్పడం లేదు. ఇక్కడా అలాంటి ఉద్యమం వస్తే తప్ప వీరు స్పందించేలా లేరు. క్యాలెండర్లు మారాయి కానీ కొలువులు మాత్రం రావడలేదని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలిస్తానన్న కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు దాటినా నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. ఇటీవలే సిఎం రేవంత్ 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. అంటే ఆయన ఇచ్చిన హామీని ఆయనే నెరవేర్చలేదని చెబుతున్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్కు రెండేండ్లు పూర్తయినా.. నోటిఫికేషన్లు విడుదల చేయలేదు. నోటిఫికేషన్లపై మాట తప్పిన సర్కార్ మీద నిరు ద్యోగులు ఆగ్రహంగా ఉన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్.. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ.. నాలుగువేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి.. ఇదీ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ. కానీ, అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించింది. జాబ్ క్యాలెండర్ జాడ లేదు. నిరుద్యోగ భృతి ఊసులేదు. 'ఇదిగో మా నిబద్ధత..' అంటూ 2024 ఆగస్టు 2న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. 15 రకాల నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పారు. ఈ క్యాలెండర్ గడువు కూడా ముగిసింది. కానీ, అందులో పేర్కొన్న ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదు. 2025 ఆగస్టు 2,శనివారంతో 2026 ఆగస్టు 2 కూడా గడిచిపోయింది.రెండేండ్ల గడువు పూర్త య్యింది. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్కు విలువ లేకుండా పోయింది. నిరుద్యోగ యువతను తమవైపు తిప్పుకొనేం దుకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ ప్రకటించింది. దీనిని ఎన్నికల మ్యానిఫెస్టోలో సైతం పొందు పరిచింది. కానీ, డిక్లరేషన్లో ప్రకటించిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. ఉద్యోగాలొచ్చే వరకు యువతకు నెలకు రూ. 4వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని కూడా కాంగ్రెస్ నేతలు మరచిపోయారు. అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చలేదు. రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామన్న హామీని పట్టించుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఏటా దాదాపు 9వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అవుతున్నట్లు అంచనాలు ఉన్నాయి. వీరితోపాటు విద్యుత్తు సంస్థలు, పలు బోర్డులు, విభాగా ల్లోనూ పెద్దఎత్తున ఉద్యోగ విరమణ పొందుతున్నారు. తాజా గణాంకాల ప్రకారం పాఠశాల విద్యాశాఖలో 14వేలకుపైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అంటున్నారు. యూనివర్సిటీల్లో 2వేలకుపైగా బోధన, మరో 2,800 బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గురుకులాల్లో ఆరువేలు, ఆర్టీసీలో మూడువేలకుపైగా, పోలీసుశాఖలో 17వేలకుపైగా ఖాళీలున్నాయి. ఎక్సైజ్ శాఖలో వెయ్యి, అంగన్వాడీల్లో 15వేలకుపైగా, మైనారిటీ సంక్షేమ శాఖలో మూడు వేలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇలా పలు శాఖల్లో పెద్దఎత్తున ఖాళీలున్నా సర్కార్ నోటిఫికేషన్లు విడుదల చేయడం లేదన్న ఆందోళన నిరుద్యోగుల్లో ఉంది. మరోవైపు రాష్ట్రంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండటం గమనార్హం. మూడు లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులుంటే అంతే స్థాయిలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. దీనికి గత కెసిఆర్ ప్రభుత్వం ప్రధాన దోషిగా ప్రకటించాలి. ఇంటికో ఉద్యోగం అంటూ మోసం చేసి, అలా అనలేదని బుకాయించారు. లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెట్టుమీద ఆకులతో ఇస్తార్లు కుట్టినట్లు లెక్కలు చెప్పారు. ఏతావాతా ఎవరు అధికారంలోకి వచ్చినా తమ స్వప్రయోజనాలు తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని తేల్చారు. అలు కెసిఆర్, రేవంత్, చంద్రబాబు, జగన్ ఎవరైనా ప్రజలు మాటలతో బురిడీ కొట్టించడంలో ఆరితేరారు.

## డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం...

మొదటిపేజీ తరువాయి

కేంద్ర సహకారంతో ఏపీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదనపు పన్నుల వాటా కేటాయింపుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన విడుదలయ్యే పన్నుల వాటాతో పాటు అదనంగా రూ.4,597 కోట్ల పన్నుల వాటా కేటాయించారని వెల్లడించారు. రాష్ట్ర పన్నుల వాటాను కేందప్రభుత్వం సకాలంలో కేటాయించడంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం చేకూరుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. అదనపు పన్నుల వాటా విడుదలతో ఏపీలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతున్నాయని ఉద్ఘాటించారు. కేంద్రప్రభుత్వం ఏపీ అభివృద్ధికి నిరంతరం అందిస్తున్న సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతగానో దోహదపడుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పొగాకు రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి పెమ్మసాని

మొదటిపేజీ తరువాయి

ఈ నిర్ణయం ద్వారా సుమారు 45,000 మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.ఈ ప్యాకేజీలో భాగంగా ప్రతి రైతుకు రూ. 50 వేల చొప్పున వడ్డీలేని రుణాన్ని అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ రుణాన్ని రెండేళ్ల కాలపరిమితిలో తిరిగి చెల్లించే వెసులుబాటు కల్పించారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 250 కోట్లు కేటాయించింది. దీనికి అదనంగా, 'లో' (్రాశీఙ), 'ఆఫ్-స్టైల్' (్రాటట-రీఎశ్రీవ) రకాల పొగాకుకు కిలోకు రూ. 10 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తుందని, ఈ మొత్తం నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ అవుతుందని వివరించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాపై దాదాపు రూ. 100 కోట్ల భారం పడుతుందని అంచనా వేశారు.పొగాకు ఎగుమతిదారులు సైతం కనీస కొనుగోలు ధరలకు అంగీకరించారని పెమ్మసాని పేర్కొన్నారు. దీని ప్రకారం.. బ్రైట్ రకం కిలోకు రూ. 230, మీడియం రకం రూ. 190, లో రకం రూ. 110 మరియు ఆఫ్-స్టైల్ రకం రూ. 130గా ధరలను నిర్ణయించారు. ఈ సహాయక చర్యలు సోమవారం నుంచే అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది తమ కూటమి ప్రభుత్వం రూ. 146 కోట్ల విలువైన బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

## అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు గడువు ప్రకారం పూర్తి కావాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో ఏజీఐసీఎల్ ఎండీ అభిషేక్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాల్రెడ్డితో పాటు పలువురు చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. అమరావతి ల్యాండ్మార్క్లుగా నిలవనున్న అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణ పనులు ఏయే దశల్లో ఉన్నాయనే వివరాలను నారాయణ అధికారులను అడిగి తెలుసు కున్నారు. వర్షాకాలం దృష్ట్యా నిర్మాణాలు నిలిచిపోకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటూ పనులను నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువు (టార్గెట్స్) ప్రకారమే రాజధాని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపిం చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్ట్ సంస్థలకు, అధికారులకు మంత్రి నారాయణ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు

### అన్ని శాఖల అధికారులను ఆదేశించిన సిఎస్

హైదరాబాద్,ఆగస్ట్3( ప్రజా సీమ ):

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించి వివిధ శాఖల అధికారులతో సిఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, దేశ స్వాతంత్య్ర స్ఫూర్తికి తగిన విధంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ముందుగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లోని సైనిక్ స్మారక్ వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటిస్తారని, అనంతరం హైదరాబాద్ గోల్కొండ కోటలోని రాణీ మహల్ లాన్స్లో నిర్వహించే ఈ వేడుకలకు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించి, ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని సిఎస్ తెలిపారు. వేడుకల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖలు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ఆయన ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వేదిక ఏర్పాటు, సిట్టింగ్ ఇతర సౌకర్యాలు, అత్యవసర సేవలు తదితర అంశాలపై ముందస్తు ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ÷రిళిడ్లు, భవనాల శాఖ వేదిక నిర్మాణం, స్టేజ్, సిట్టింగ్ ఏర్పాట్లు, బ్యారికేడింగ్, రహదారుల మరమ్మతులు, తదితర మౌలిక సదుపాయాల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు శాఖ భద్రతా, ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టడంతో పాటు వీఐపీలు, పాల్గొనేవారి రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులు వేదిక పరిసరాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, సుందరీకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ తగిన సంఖ్యలో వైద్య బృందాలు, అంబులెన్సులు, ప్రాథమిక చికిత్స కేంద్రాలను వ్యూహాత్మక ప్రాంతాల్లో అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక శాఖ అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ÷ర్ టెండర్లు, అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, బ్యాకప్ ఏర్పాట్లను చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. ఇతర శాఖలు కూడా తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, అన్ని పనులను వేడుకలకు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి తనిఖీలు, సమీక్షలు నిర్వహించాలని, రాష్ట్ర ప్రతిష్ఠను చాటే విధంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, వాణి ప్రసాద్, జీఏడీ (పొలిటికల్) ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, హోంశాఖ ప్రధాన కార్యదర్శి శిఖా గోయెల్, డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సమాచార / పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎపి రైతులకు ప్రభుత్వం శుభవార్త

మొదటిపేజీ తరువాయి

రూ.1 ప్రీమియంతో అన్నదాతలకు పంటల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఏపీ సర్కార్ వివరించింది. ఇప్పటికి కూడా నమోదు చేసుకోని రైతులు వెంటనే బీమా నమోదు చేసుకోవాలని సూచించింది. సాగు చేసిన ప్రతి ఎకరానికి బీమా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. బ్యాంకులు, సీఎస్సీ కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు, ఔఅఖ మొబైల్ యాప్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని ఏపీ ప్రభుత్వం పేర్కొంది.

## జార్ఖండ్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్...

మొదటిపేజీ తరువాయి

నిందితులకు శిక్ష పడటమే మా ప్రధాన లక్ష్యం అని స్టేడియంలోని ఆందోళనకారులను ఉద్దేశించి మహతో మాట్లాడారు. పేపర్ లీక్ ఆరోపణలు, నియామక ప్రక్రియలో అవకతవకలు, పాలనాపరమైన లోపాలతో తమ కెరీర్కు తీవ్రనష్టం వాటిల్లుతోందంటూ ఆ రాష్ట్రంలోని విద్యార్థులు కొన్ని వారాల క్రితం నిరసనలు ప్రారంభించారు. జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ సీజీఎల్ పరీక్షలకు సంబంధించి ఓఎంఆర్ షీట్ వైరల్ అయిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని ఆందోళనకారులు విమర్శించారు. ఈ పరీక్షల విషయంలో సంస్థాగత మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. వీరికి సీజేపీ మద్దతు ప్రకటించింది. నిరసనకారులతో మాట్లాడాం. వారికి మేం అండగా ఉంటాం. వారి డిమాండ్లకు మా మద్దతు ఉంటుందని అభిజీత్ దీప్కే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో పేపర్ లీకైనట్టు ఆరోపణలు రావడంతో అక్కడి విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కాక్రోచ్ జనతా పార్టీ తాజాగా ఝార్ఖండ్ విద్యార్థులకు మద్దతు ప్రకటించింది. దేశరాజధాని రాంచీలో ప్రస్తుతం విద్యార్థుల నిరసనలు మిన్నంటాయి. పేపర్ లీక్ ఉదంతంపై దర్యాప్తు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద విద్యార్థులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహతో ఆదివారం ఆమరణ దీక్ష ప్రారంభించారు. వారాల తరబడి నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని మహతో ఆరోపించారు. కమిషన్, ప్రభుత్వం తీరుతో విద్యార్థుల మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తమ డిమాండ్స్కు ఆమోదం తెలిపే వరకూ తన దీక్ష కొనసాగుతుందని చెప్పారు. ఇటీవల జరిగిన ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో టీడీపీఎల్ ద్వారా జరిగిన పరీక్షలను సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఎగ్జామ్లోనైనా పేపర్ లీక్ జరుగుతూనే ఉందని ఒక విద్యార్థులు మండిపడ్డారు. ఈ విషయాలపై సీఎం హేమంత్ సోరెన్ తమతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

## 20 లక్షల మార్క్ దాటిన 'ఇంటింటికీ తెలుగు దేశం -2026'... నారా లోకేశ్ హర్షం


మొదటిపేజీ తరువాయి

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం -- 2026, 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి--సంక్షేమం" కార్యక్రమం కీలక మైలురాయిని చేరుకుంది. పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 20 లక్షలకు పైగా కుటుంబాలను నేరుగా కలిసినట్లు టీడీపీ ప్రకటించింది.ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించాయి. దీంతో ఈ కార్యక్రమం ద్వారా చేరిన మొత్తం ఇళ్ల సంఖ్య 20.61 లక్షలకు చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ఛార్జ్లు, ప్రజాప్రతినిధులతో పాటు అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం 20 లక్షల ఇళ్ల మార్క్ను దాటడంపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని, ఇది కార్యక్రమంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ మైలురాయిని అధిగమించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## మహంకాళి ఆలయం వద్ద జోగినిలకు అవమానం

మొదటిపేజీ తరువాయి

పోలీసులు కనీసం జోగినిలని అని కూడా చూడకుండా బయటకు ఎందుకు నెట్టేశారని ప్రశ్నించారు. జోగినిలకు గౌరవం, ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలని ప్రభుత్వాన్ని జోగిని శ్యామల కోరారు. ఈ క్రమంలో ఉజ్జయిని మహంకాళి ఆలయం ముందు జోగినిలు సోమవారం ధర్నా చేపట్టారు. ఆదివారం బోనాల వేడుకల్లో జోగినిలను అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే జోగిని శ్యామలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు జోగినిలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బ్యారికేడ్లు తొలగించుకుని మహంకాళి ఆలయంలోకి జోగినిలు ప్రవేశించారు. మహంకాళి ఆలయం ముందు జోగినిల ఆందోళనతో ఆలస్యంగా రంగం కార్యక్రమం ప్రారంభమైంది. జోగినిల ఆందోళనతో అమ్మవారి ఆలయం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది. జోగినిలను చర్చలకు పిలిచి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండోమెంట్ ఉన్నతాధికారులు మాట్లాడారు. ఆందోళనను విరమించాలని జోగినిలను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.



ప్రజాసీమ

# మై భారత్ పోర్టల్‌లో జిల్లా యువత నమోదు విస్తృతంగా జరగాలి





## - అవకాశాల కల్పనలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## - జిల్లా ఇంఛార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ పిలుపు

మదనపల్లె (ప్రజా సీమ)

అన్నమయ్య జిల్లాలో అర్హులైన యువతను పెద్దఎత్తున మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయించేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో మై భారత్ కేంద్రం - యువ అంశంపై జిల్లా సలహా మండలి సమావేశం ఇన్చార్జి కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు మై భారత్ పోర్టల్ ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తోం దన్నారు.జిల్లాలోని యువతకు ఈ పోర్టల్ ద్వారా ప్రభుత్వ పథకాలు,స్వచ్ఛంద సేవా కార్య క్రమాలు, నైపుణ్యాభి. వృద్ధి, నాయకత్వ వికాసం,జాతీయ స్థాయి కార్య క్రమాల్లో పాల్గొనే అవకాశాలు అందుబాటు లోకి వస్తాయని తెలిపారు.జిల్లాలో నిర్వహిస్తున్న మై భారత్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విద్య,యువజన ,నైపుణ్యాభివృద్ధి,గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు పరస్పర సమన్వయం తో పనిచేసి అర్హులైన ప్రతి యువకుడిని, యువతిని పోర్టల్‌లో నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా యువ జన అధికారి దీపక్ జేమ్స్ మాట్లాడుతూ మై భారత్ పోర్టల్ ద్వారా యువతకు స్వచ్ఛంద సేవా అవకాశాలు, నైపుణ్యాభి .వృద్ధి శిక్షణలు,నాయకత్వ వికాస కార్యక్రమాలు, ఉపాధి మరియు జాతీయ స్థాయి యువజన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని వివరించారు.ఈ సమావేశం లో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డీఆర్ఓ వెంకటేష్, కెఆర్‌సీసీ ఎస్‌డీసీ చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా సలహా మండలి సభ్యులు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జ్యోతి సిద్దేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి గురించి మంత్రికి వినతి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి

సిద్ధవటం (ప్రజా సీమ )

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు శనివారపు మోహన్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కడప జిల్లా సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో శ్రీశైలం దక్షిణ ద్వారంగా పిలవబడే జ్యోతి సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని అన్ని విధాలాగా అభివృద్ధి చేయాలని మంత్రివర్యులు ను కోరడం జరిగిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధికి వీలైనంత త్వరలో పనులు చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజవర్గ పరిశీలకులు తెలిపారు అనంతరం ఆత్మకూరు నియోజకవర్గం లో పలు మండలాలలో డోర్ టు డోర్ కార్యక్రమంలో నిర్వహించి రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక ఎలక్షన్లలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి కర పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు దేశంలో నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి బాటలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పరుగులు పెడు తుందని వారన్నారు, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ప్రజలే చెప్తున్నారని ఉదాహరణకు తల్లికి వందనం, ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం అందుతుందని, శ్రీ శక్తి పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారని, అలాగే ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని, రైతులకు రైతు భరోసా, ఇలా మరెన్నో పథకాలను ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు, శనివారపు మోహన్ రెడ్డి, తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు







# ఎస్ఎస్ఏ ఉద్యోగుల ఆకలి కేకలు వినాలి

## వెంటనే జీతాలు విడుదల చేయాలి

## రాష్ట్ర కోశాధికారి బద్వేలి చిన్న వెంకటయ్య

సిద్ధవటం (ప్రజా సీమ )

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష (ఎస్ఎస్ఏ) పరిధిలో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు, కాంట్రాక్టు ఉద్యోగులు గత రెండు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్ల 138 / 2017 రాష్ట్ర సంఘం కోశాధికారి బద్వేలి చిన్న వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి జీతాలను విడుదల చేయడంతో పాటు ఉద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా అతి తక్కువ వేతనాలతో ఎన్నో ఏళ్లుగా విద్యాశాఖకు సేవలందిస్తున్నారని తెలిపారు. అలాంటి స్వల్ప వేతనాలు కూడా నెలల తరబడి అందకపోవడంతో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, వైద్య ఖర్చులు, నిత్యావసరాల నిర్వహణ కూడా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత 14 సంవత్సరాలుగా సమగ్ర శిక్షలో పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో తమ పాత్ర ఎంతో కీలకమైనప్పటికీ, ఉద్యోగుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లకు ఎంటీఎస్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులను గుర్తించి తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు. అలాగే "పార్ట్‌టైమ్" అనే పదాన్ని తొలగించి, ఒకేషనల్ ఫుల్‌టైమ్ టీచర్లుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలు విద్యావ్యవస్థకు ఎంతో కీలకమైనవని, అయినప్పటికీ వారి హక్కులు, వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురికావడం విచారకరమని చిన్న వెంకటయ్య అన్నారు. వేలాది మంది ఉద్యోగుల కుటుంబాలు జీతాల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో



ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించే దిశగా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బహుజన యువసేన ఫిర్యాదుపై స్పందించిన ఆహార భద్రత శాఖ

## - మదనపల్లెలో హోటళ్లు ,,రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు

మదనపల్లె (ప్రజా సీమ)



పట్టణంలోని హోటళ్లు,రెస్టారెంట్లలో పరిశుభ్రత లోపాలు,వంట నూనెను పదేపదే వినియోగించడం,ప్రిజర్వేటివ్‌లతో కూడిన ఆహార పదార్థాలను ఉపయోగించడం ద్వారా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ పది రోజుల క్రితం జిల్లా ఆహార భద్రతాధికారిణి హరితకి ఫిర్యాదు చేశారు.ఆ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా ఆహార భద్రతాధికారి హరిత సోమవారం పునీత్ కుమార్ సమక్షంలో మదనపల్లెలోని పలు హోటళ్లు,రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో అనేక హోటళ్లలో వంట నూనెను పదేపదే వినియోగించడం, ప్రిజర్వేటివ్‌ల వాడకం,పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం, వంటశాలలు అపరిశుభ్రంగా ఉండటం వంటి తీవ్రమైన ఉల్లంఘనలు గుర్తించారు. సంబంధిత హోటళ్లకు నోటీసులు జారీ చేయడంతో పాటు జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదుపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న జిల్లా ఆహార భద్రతాధికారి హరితకి మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.అయితే ఈరోజుతోనే కాకుండా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు తరచూ నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే హోటళ్లు,రెస్టారెంట్లపై ఎలాంటి రాజీలేకుండా చట్టపరమైన చర్యలు కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి విశేష స్పందన

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ హర్షం

మదనపల్లె (ప్రజా సీమ)

: పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.సోమవారం 20వ వార్డు పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పచ్చిపాల తులసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడానికి ప్రతి ఇంటికి వెళ్తున్న సమయంలో వారు అపూర్వ స్వాగతం పలకడం కొత్త ఉత్సాహాన్ని నింపుతోందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.నూతన పరిశ్రమలు,పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని,దీని వెనుక ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉందని కొనియాడారు.అదేవిధంగా మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ప్రశంసించారు.20వ వార్డులోని ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వాటిని సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# మిట్స్ విద్యార్థినులకు ఎస్‌బీఐ ప్లాటినమ్ జూబ్లీ ఆశా స్కాలర్‌షిప్స్

## - ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి హర్షం

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఎంబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు అఖిల ఎడగొట్టు మరియు గైక్వాడ్ జాస్రిత ప్రతిష్టాత్మకమైన ఎస్‌బీఐ ప్లాటినమ్ జూబ్లీ ఆశా స్కాలర్‌షిప్ 2026-27కు ఎంపిక కావడం గర్వకారణమని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన ప్రతి విద్యార్థినికి రూ.1,15,000 చొప్పున,మొత్తం రూ.2,30,000 ఆర్థిక సహాయం మంజూరైనట్లు ఆయన వెల్లడించారు.భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) విభాగమైన ఎస్‌బీఐ ఫౌండేషన్ అందిస్తున్న ఈ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్ కార్యక్రమం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉన్నత విద్యను కొనసాగించే అవకాశాన్ని కల్పించడమే లక్ష్యంగా నిర్వహించబడుతోందని తెలిపారు.గత విద్యార్హతల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం ఈ స్కాలర్‌షిప్‌ను అందజేస్తున్నారు.స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థినులను మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వ్యవస్థాపకులు అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,సీనియర్ మేనేజర్ (స్టూడెంట్ అఫైర్స్) డాక్టర్ అథాహర్ సమీనా,డీన్-మేనేజ్మెంట్ స్టడీస్ డాక్టర్ భానుశ్రీ రెడ్డి మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.




# ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్లో స్థానిక విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వండి

## -కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి.

రైల్వే కోడూరు ( ప్రజాసీమ )

తిరుపతి జిల్లా, రైల్వేకోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామానికి చెందిన నిరాశ్రిత కుటుంబాల పిల్లల విద్యాహక్కు ప్రశ్నార్థకంగా మారింది. సర్వస్వం కోల్పోయిన స్థానిక గ్రామీణ బాధితుల సంక్షేమం కోసం 2018లో ఏపీఎండీసీ సౌజన్యంతో, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల కింద నిర్మించిన పాఠశాలలో నేడు స్థానికులకే ప్రాధాన్యం కరువైందని, రాయలసీమ జోనల్ బూత్ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.?మంగంపేట, కాంపల్లి, హరిజనవాడ, అరుంధతి వాడ, అగ్రహారం, కొత్త మంగంపేట గ్రామాలలో ఇళ్లు, భూములు కోల్పోయి అభాగ్యులుగా మారిన నిరుపేద కుటుంబాల పిల్లలకు ఇన్నాళ్లూ ఈ విద్యాసంస్థలో ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తమవుతోంది. ఎల్కేజీ ప్రవేశాల కోసం పేద కుటుంబాలకు చెందిన పిల్లల తల్లిదండ్రుల నుంచి రూ. 300 వసూలు చేసినప్పటికీ, కనీసం ప్రవేశాలు కల్పించకపోగా, వారి నుండి స్పష్టమైన సమాధానం కూడా లభించకపోవడం యాజమాన్య నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ప్రాథమిక విద్యనభ్యసించి తమ భవిష్యత్తును దిద్దుకుందామనుకున్న చిన్నారుల ఆశలపై ఈ వైఖరి నీళ్లు చల్లుతోందనీ ఆరోపించారు.?ఈ విద్యాసంస్థ ప్రాంగణంలో స్థానికులకు దక్కాల్సిన ప్రవేశాలను నిరాకరిస్తూ, ఇబ్బందులకు గురిచేస్తున్న తీరుపై రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, మరియు అధ్య వెంకటేష్ తీవ్ర ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్ యాజమాన్యం వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ. స్థానిక నిరాశ్రయులకు జరుగుతున్న అన్యాయాన్ని, విద్యాసంస్థ యాజమాన్య తీరును జిల్లా పాలనాధికారి (కలెక్టర్) దృష్టికి తీసుకెళ్లి విన్నవించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధిత కుటుంబాల పిల్లలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రజాసీమ

# డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన





## యువత మేలుకో నాటక ప్రదర్శన

### ఏఎస్ఐ సుబ్బరామచంద్ర

సిద్ధవటం (ప్రజా సీమ)

జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కళా జాగ్రుతి బృందం విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు మండల కేంద్రమైన సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సోమవారం కడప జిల్లా ఎస్పీ నచి కేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మండల ఎస్ ఐ హారిక ఆధ్వర్యంలో పోలీస్ కళా జాగృతి బృందం వారిచే యువత మేలుకో నాటిక ప్రదర్శన కల్పించి మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మాట్లాడుతూ నేటి సమాజంలో యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి వారి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు మత్తు పదార్థాలు వాడిన అమ్మిన శిక్షల గురించి విద్యార్థులకు తెలిపారు మత్తు పదార్థాల ఆచూకీ తెలిపిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్1972 కి కాల్ చేసి తెలియజేయాలన్నారు స్కూల్ హెడ్మాస్టర్ సునీత మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు సమాజంలోని రుగ్మతలు వాటి వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి సమాజానికి ఉపయోగపడాలని హితవు పలికారు ఈగల్ టీం గురు శేఖర్ విద్యార్థులచే యువత మేలుకో మత్తు నుండి తేరు కో డ్రగ్స్ వద్దు, జీవితం ముద్దు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేశారు పోలీస్ కళ జాగృతి బృందం ప్రదర్శన విద్యార్థులను అలరించింది ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, విద్యార్థులు, మరియు కళాబృందం సభ్యులు, సుశీల, ఉదయ్, శ్రీరామ్, మధు, కరుణాకర్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# తెలుగుదేశం బలోపేతానికి కొణిదెల లోకేష్ సేవలు అమోఘం

- ముదివేడులో అట్టహాసంగా యువనేత జన్మదిన వేడుకలు
- కార్యకర్తలు,ప్రజలకు పెద్దఎత్తున అన్నదానం

మదనపల్లె (ప్రజా సీమ)

తెలుగుదేశం పార్టీ మదనపల్లి నియోజకవర్గం యువ నాయకులు,ఎన్ఆర్ఐ కొణిదెల లోకేష్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం ఆయన పుట్టినరోజు వేడుకలను తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,ముదివేడులో తెలుగుదేశం రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు అయూబ్ బాషా మరియు పార్టీ శ్రేణుల సమక్షంలో అట్టహాసంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి కొణిదల లోకేష్ నాయుడుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కొణిదెల లోకేష్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి,సేవా కార్యక్రమాల పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.ఈ సందర్భంగా అయూబ్ బాషా మాట్లాడుతూ కొణిదెల లోకేష్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు పార్టీ అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని కొనియాడారు.అటు సేవా కార్యక్రమాలలోనూ ఇటు పార్టీ కార్యక్రమాలలోను తనదైన ముద్ర వేస్తున్న లోకేష్ కొణిదెల ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,తెలుగు యువత నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





# అపోహలొద్దు.. నిజమైన చేనేత కార్మికులకే 'నేతన్నకు భరోసా' లబ్ధి

**ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అర్హుల ఖాతాల్లో రూ.25 వేల జమకు ప్రభుత్వం సిద్ధం**

**ఆగస్టు 5లోపు అవసరమైన ధ్రువపత్రాలతో సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి**

**అర్హులైన ప్రతి నేతన్నకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే విశ్వాసం**

**రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్**

సిద్ధవటం ప్రజా సీమ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'నేతన్నకు భరోసా' పథకంపై చేనేత కార్మికులు ఎలాంటి అపోహలకు లోనుకావద్దని, నిజమైన అర్హులైన చేనేత కార్మికులందరికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ అన్నారు. సోమవారం మాధవరం-1 గ్రామంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అర్హులైన చేనేత కార్మికుల బ్యాంకు ఖాతాల్లో రూ. 25 వేల ఆర్థిక సహాయం జమ చేయనున్న నేపథ్యంలో, చేనేత ఌ జౌళి శాఖ మంత్రి సవితమ్మ సూచనల మేరకు అర్హులైన నేతన్నలు ఆగస్టు 5 సాయంత్రంలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, చేనేత గుర్తింపు కార్డు, ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా వివరాలతో సంబంధిత గ్రామ లేదా వార్డు సచివాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. అద్దె ఇళ్లలో నివసించడం, విద్యుత్ మీటర్లు కుటుంబ సభ్యులు లేదా ఇతరుల పేర్లపై ఉండడం వంటి సాంకేతిక కారణాలతో నిజమైన చేనేత కార్మికులు పథకానికి దూరం కాకుండా ప్రభుత్వం తగిన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో చేనేత ఌ జౌళి శాఖ అధికారులు సమగ్రంగా పరిశీలించి, వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నిజమైన చేనేత కార్మికులకే నేరుగా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన ప్రతి నేతన్నకు 'నేతన్నకు భరోసా' పథకం లబ్ధి చేకూరుస్తుందనే విశ్వాసం వ్యక్తం చేసిన రవిశంకర్, చేనేత కార్మికులందరూ ఆలస్యం చేయకుండా అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకుని ఈ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# పిఠాపురం పాడా కార్యాలయం పీజీఆర్ఎస్‌లో 30 అర్జీలు స్వీకరణ

## సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి:

### పాడా పీడీ- డా. ఎన్. శివరాంప్రసాద్

పిఠాపురం (ప్రజా సీమ )

ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ డా. ఎన్. శివరాంప్రసాద్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 30 అర్జీలు అందాయని తెలిపారు. వాటిలో రెవెన్యూ-10, మున్సిపాలిటీ-4, పంచాయతీరాజ్-6, ఇరిగేషన్-4, ఇతర శాఖలకు చెందినవి-6 ఉన్నట్లు వెల్లడించారు. అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే, అర్జీదారులు తమ ఫిర్యాదు నమోదు వివరాలు, దాని ప్రస్తుత స్థితి తెలుసుకోవడానికి 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) హెల్ప్‌లైన్‌కు నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం







## టిడిపి ఇన్చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు (ప్రజాసీమ);

అభివృద్ధి సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

సోమవారంబద్వేలు నియోజకవర్గం, అట్లూరు మండలం,అట్లూరు క్రాస్ రోడ్ లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రజలను నేరుగా కలిసి గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎవరికి అయినా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎక్కడా వెనకడుగు వేయడం లేదన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆదాయ వనరులు తక్కువగా ఉన్నప్పటికీ అభివృద్ధి మరియు సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.అభివృద్ధి విషయంలో గతంలో ఎన్నడూ లేనంతగా గుంతలు లేని రహదారుల నిర్మాణం చేపట్టామని తెలిపారు. అలాగే అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు భోగాపురం విమానాశ్రయం ప్రారంభం కూడా రాష్ట్ర అభివృద్ధికి దోహదపడిందన్నారు.ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, అట్లూరు మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డలకు శ్రేష్టకరం

## సిహెచ్ఓ, లక్ష్మీ నరసమ్మ

సిద్ధవటం (ప్రజా సీమ)

తల్లిపాలే బిడ్డకు ఉత్తమ ఆహారమని అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని కమ్యూనిటీ హెల్త్ అధికారి లక్ష్మీ నరసమ్మ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని ఎగువపేట అంగన్వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని తల్లులకు వైద్య సిబ్బంది సూచించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు నుండి తల్లిపాలే బిడ్డకు తాపాలని బిడ్డ కోరినప్పుడల్లా తల్లి పగలు, రాత్రి పాలు తాపాలని బిడ్డ బిడ్డకు, ఎడమ పాటిస్తే తల్లి ఆరోగ్యవంతులుగా ఉంటారని సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మౌలాలి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య అంగన్వాడి టీచర్ ఆశ వర్కర్ ఓబులమ్మ, పిల్లల తల్లులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# తాళ్లపాకలో శ్రీ శివకేశవులకు వైభవంగా పుష్పయాగం

రాజంపేట,(ప్రజా సీమ)

రాజంపేట మండలం తాళ్లపాకలో సోమవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి, కామాక్షి సమేత శ్రీ సిద్ధేశ్వర స్వామి వారికి టీటీడీ వేద పండితుల ఆధ్వర్యంలో పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ పుష్పార్చనలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఆలపించిన "శివుడు అంటేనేమి... కేశవుడంటేనేమి..." అనే భక్తి గేయం భక్తులను విశేషంగా ఆకట్టుకుని ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్ల ఆశీస్సులు పొందారు. శ్రీశైలం దేవస్థానం చైర్మన్, పోతు గుంట రమేష్ నాయుడు.మరియు తాళ్లపాక గ్రామ పెద్దలు అదృష్ట, మోహన్ రావు, ఉద్దండం సుబ్రమణ్యం. వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.



ప్రజాసీమ

# ఉపాధి హామీ కూలీలకు మాదకద్రవ్యాలపై అవగాహన

## -ఈగల్ పల్లెబాట' కార్యక్రమంలో దుష్పరిణామాలపై వివరాలు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన 'ఈగల్ పల్లెబాట' కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈగల్ సిబ్బంది గంజాయి, మత్తు పదార్థాలు తదితర మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజంపై కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండి వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధి హామీ కార్మికులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సిబ్బంది సూర్య చక్ర, ధర్మ తేజ, ఏపీఓ బెజవాడ సత్యనారాయణ పాల్గొన్నారు.






# ఈనెల 23న మదనపల్లెలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు

## - మంత్రులను ఆహ్వానించిన యూనియన్ నాయకులు

మదనపల్లె (ప్రజా సీమ)

అన్నమయ్య జిల్లా,రాయచోటి నియోజకవర్గం ,చిన్నమండెం మండలం,పడమటికోన గ్రామం బోరెడ్డిగారి పల్లెలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,అదేవిధంగా నంద్యాల జిల్లా బనగానిపల్లిలో అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిలను వారి స్వగృహాలలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్),ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్టు అసోసియేషన్ (ఏపీబీజెఎ) అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 23వ తేదీన మదనపల్లిలో జరుగబోవు అన్నమయ్య జిల్లా మహాసభలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మదనపల్లిలో తొలిసారి జరుగుతున్న ఈ మహాసభలకు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఇతర ప్రముఖులను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ జిల్లా మహాసభలకు మంత్రులు హాజరవుతామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఇన్చార్జ్ కే.జయరాజ్ ,ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ రాయల్,హిదాయతుల్లా (అప్పా),ఏపీబీజెఎ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రసాద్,రమేష్



బాబు,నంద్యాల జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్,ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు షేక్ సలీం బాషా,శ్రీనివాసులు నాయుడు ,జాకీర్ హుస్సేన్,మంజునాథ్,బనగానపల్లె నియోజకవర్గ కార్యదర్శి షాషావలి,మండల అధ్యక్షులు చంద్రశేఖర్,అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ,రవి రాజ,షేక్ అస్లాం,నవాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో చౌక ధరలకు సన్నబియ్యం విక్రయ కేంద్రాలు ప్రారంభం







## - పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఊరట: తుమ్మల రామస్వామి బాబు

## - కందరాడ, గొల్లప్రోలులో రైస్ స్టోర్ల ప్రారంభం

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి, రాష్ట్రంలో సంక్షేమం సమాంతరంగా కొనసాగుతున్నాయని కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని తక్కువ ధరకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైస్ స్టోర్లు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పిఠాపురం మండలం కందరాడలోని వెంకటేశ్వర రైస్‌మిల్ సమీపంలో ఏర్పాటు చేసిన రైస్ స్టోర్‌ను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్‌తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం గొల్లప్రోలు పట్టణంలోని రైస్‌మిల్ వద్ద ఏర్పాటు చేసిన మరో బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యుడు ఒదురి కిషోర్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్లు కడలి ఈశ్వరి, మాల కొండయ్య గండి కొండల రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ.. పెరుగుతున్న జీవన వ్యయ భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. నాణ్యమైన బియ్యాన్ని తగ్గింపు ధరలకు అందించడం ద్వారా సామాన్య కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంలోని ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి రైస్ మిల్లర్ల సహకారంతో సన్నబియ్యాన్ని తక్కువ ధరకే అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ప్రాంతాల్లో రైస్ స్టోర్లను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు .కార్యక్రమంలో పిఠాపురం ఏఎంసీ చైర్మన్ వకపల్లి దేవి సూర్యప్రకాశ్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ శంకర్, పిఠాపురం మండల అధ్యక్షుడు వెన్న జగదీష్, గొల్లప్రోలు మండల అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్, పిఠాపురం పట్టణ అధ్యక్షురాలు డా. చిక్కాల వరలక్ష్మి, గొల్లప్రోలు టౌన్ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, బీజేపీ రూరల్ అధ్యక్షుడు కొండలరావు, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు వల్లూరు సూర్యప్రకాశరావు, డీఎస్‌వో ప్రసన్న, తహసీల్దార్ పి.వి.వి. గోపాలకృష్ణ, ఎంఎస్‌వో సంధ్య, అన్నవరం దేవస్థానం ఇన్వైటీ సభ్యుడు గంజి గోవిందరాజు, జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, అధికారులు, రైస్ మిల్లర్లు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రాయచోటిలో గంజాయి పట్టివేత

## బీహార్ వాసి అరెస్ట్

రాయచోటి (ప్రజా సీమ)

అన్నమయ్య జిల్లా రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపల్లె రింగ్ రోడ్ వద్ద అక్రమంగా గంజాయి అమ్ముతున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తిని పోలీసులు సోమవారం ఉదయం అరెస్ట్ చేశారు. రాబడిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ దీరజ్ కునుబిల్లి. ఐపిఎస్,డిఎస్పీ కృష్ణ మోహన్ ఆదేశాలు మేరకు ఎస్ ఐ ఎం. విష్ణువర్ధన్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించి హర్మోద్ కుమార్ (32) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని,అతని వద్ద నుంచి ఒక ప్లాస్టిక్ కవర్‌లో ఉన్న 1.1 కిలోల (1100 గ్రాములు) గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వెంకటా చలపతి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనోపాధి కోసం రాయచోటికి వచ్చి కూలి పనులు చేసుకుంటూ.. అక్రమంగా గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు విచారణలో నిందితుడు అంగీకరించారన్నారు. ఈ మేరకు అతనిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద క్రైమ్ నెం. 407/2026 నమోదు చేసి కోర్టులో హాజరు పరిచమన్నారు. గంజాయి లేదా మాదక ద్రవ్యాల విక్రయాలు, రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు కాల్ చేసి తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జహీర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలి


## మాజీ ఎంపీపీ గుండయ్య నాయుడు

చిట్వేల్,(ప్రజా సీమ)

కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా చేరుతున్నాయో తెలుసుకునేందుకు అమలు చేస్తున్న టీడీపి పార్టీ ఇంటింటి కార్యక్రమంలో భాగంగా సోమవారం, తుమ్మకొండ, పంచాయతీ నందు మాజీ మండల వైస్ఎంపీపీ కట్టా గుండయ్య నాయుడు, ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గుండయ్య నాయుడు ,మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజల పట్ల చిత్త శుద్ధితో పని చేస్తూ ప్రజా అవసరాలు తీరుస్తూ ఉంది అని కొనియాడారు. ప్రభుత్వ పథకాలు చేరువయ్యేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మండల్ ఇంచార్జ్ కాకర్ల నాగార్జున, క్లస్టర్ ఇంచార్జ్ బుంగటావుల రాజశేఖర్, యూనిట్ కట్టా లోకేష్, కో. యూనిట్ గుండయ్య యాదవ్, సీనియర్ నాయకులు సేతు శంకరయ్య యాదవ్,గ్రామ కమిటీ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, బూత్ ఇంచార్జ్ పుల్లగంటి మధు, ఆవులకుంట్ల శ్రీనువాసులు,జయన్న, గ్రామ కమిటీ కార్యదర్శి చలమాల కుమార్, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.



# హోటళ్లలో తగ్గని 'ధరల' మంటలు..!







## గ్యాస్ ధరలు తగ్గినా దిగిరాని టిఫిన్ రేట్లు

## డొమెస్టిక్ సిలిండర్ల వినియోగంపై ఆరోపణలు.. అధికారుల తనిఖీలు ఎప్పుడంటూ ప్రజల ప్రశ్న.

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణంలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో వినియోగదారులపై ధరల భారం కొనసాగుతోంది. ఇరాన్--అమెరికా ఉద్రిక్తతల సమయంలో గ్యాస్ కొరతను కారణంగా చూపుతూ టిఫిన్ల ధరలను 50 శాతం వరకు పెంచిన హోటల్ నిర్వాహకులు.. ప్రస్తుతం గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి చేరి, కమర్షియల్ సిలిండర్ల ధరలు తగ్గినా అదే పెరిగిన ధరలను కొనసాగిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధ పరిస్థితుల సమయంలో రూ.20 ఉన్న నాలుగు ఇడ్లీల ధరను రూ.30కు, రూ.25 ఉన్న దోశను రూ.40కు, రూ.30 ఉన్న పరోటాను రూ.40కు, రూ.20 ఉన్న ఊతప్పం, పూరీల ధరలను రూ.30కు పెంచారు. ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారినా ఆ ధరలను తగ్గించకుండా యథాతథంగా వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్యాస్ ధరలు తగ్గడం, కమర్షియల్ సిలిండర్ల సరఫరా సాధారణ స్థితికి రావడంతో హోటళ్లన్నీ మళ్లీ గ్యాస్ పొయ్యిలపైనే వంటలు చేస్తున్నప్పటికీ ధరలు మాత్రం తగ్గించకపోవడంతో సామాన్య ప్రజలపై అదనపు భారం పడుతోందని స్థానికులు చెబుతున్నారు. పెరిగిన ధరలతో హోటల్ యజమానులు భారీ లాభాలు పొందుతుండగా వినియోగదారులు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### డొమెస్టిక్ సిలిండర్ల వినియోగంపై విమర్శలు

పట్టణంలోని కొన్ని హోటళ్లలో కమర్షియల్ సిలిండర్లకు బదులుగా గృహ అవసరాలకు ఉద్దేశించిన డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే పలుచోట్ల పరిశుభ్రత ప్రమాణాలు పాటించక పోవడంతో ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హోటళ్లలో ధరల నియంత్రణతో పాటు డొమెస్టిక్ సిలిండర్ల అక్రమ వినియోగం, పరిశుభ్రత ప్రమాణాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజాసీమ

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట సంక్షేమ వెలుగులు

## - ఇంటింటా తెలుగుదేశంలో ఎమ్మెల్యే జహా స్పష్టం

మదనపల్లె (ప్రజా సీమ)

: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం సోమవారం మదనపల్లి పట్టణంలో 9,10 వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు చేపట్టిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రగతికి ఎంతగానో దోహదపడ్డాయన్నారు.నిన్నటి తల్లికి వందనం,రైతు భరోసా,దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ,మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,ఆగస్ట్ 7వ తేదీన చేనేతలకు అందిస్తున్న 24 వేల ఆర్థిక సాయం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజల బాగుకోసం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి విజయమ్మ,నవీన్ చౌదరి,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ సోమశేఖర్,రాటకొండ భారతి,శ్రీరామ వినోద్,నాగమణి,ఇక్బాల్,పెరవల్లి మధు,ఎర్రబెల్లి వెంకటరమణారెడ్డి,అన్వర్ బాషా,పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





# అధికఫీజులు వసూళ్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## - ఏపిఎస్ జేఏసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన

మదనపల్లె (ప్రజా సీమ)

జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు కనీస సౌకర్యాలు లేకున్నా విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని,ప్రభుత్వ నిబంధనల వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏపిఎస్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఇన్చార్జి కలెక్టరుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 జీవో నెంబర్ 1 ప్రకారం ఫీజులను నిర్ణయించ డానికి పాఠశాల చైర్మన్,ప్రిన్సిపాల్,విద్యార్థుల తల్లిదండ్రులు ఇద్దరు,విద్యార్థి సంఘాలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.పాఠశాల యాజమాన్యాలు వసూలు చేసిన ఫీజుల్లో 5 శాతానికి మించి తీసుకోవడానికి వీల్లేదని,వసూలు చేసిన ఫీజులో 50 శాతం మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనాలుగా ఇవ్వాలని,15 శాతం వరకు పాఠశాల నిర్వహణ విద్యుత్,అద్దె ఖర్చులు,15 శాతం స్కూల్ అభివృద్ధికి ఉపయోగించాలన్నారు.జీవో 42 ప్రకారం ఫీజును పెంచాలంటే జిల్లా ఫీజు రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలని,ఎలాంటి అనుమతి లేకుండా ప్రతి సంవత్సరం 20 నుండి 30 శాతం ఫీజును పెంచడానికి వీలు లేదన్నారు.ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల చదవడానికి విద్యార్థులు ఆకర్షించే విధంగా తల్లిదండ్రులను మభ్యపెట్టడానికి వివిధ రకాల పేర్లు జోడిస్తున్నారు.సెక్షన్ 8 (1) ప్రకారం విద్యా సంస్థల పేర్లకు ఈ టెక్నో,లెర్నింగ్, గ్లోబల్,స్మార్ట్, ఐఐటీ,నీట్, ఒలంపియాడ్, కాన్సెప్ట్,ఇంటర్నేషనల్,వంటి పదాలను చేర్చకూడదన్నారు.ఇలా వివిధ రకాల విద్యాసంస్థల



తోక పేర్లతో పాఠశాలలు అనుమతి లేకుండానే నిర్వహిస్తున్నారు.ఈ పేర్లతో భారీ హోర్డింగులు,బోర్డులతో,బ్యానర్లతో అక్కడక్కడ దర్శనమిస్తున్నాయి.విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచితంగా కేటాయించిన సీట్ల వివరాలు నోటీసు బోర్డులో పెట్టాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజుల వివరాలను నోటుసు బోర్డులో పెట్టాలని,ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరు విడుదల చెయ్యాలని,నిరుద్యోగ భృతి అమలు చెయ్యాలన్నారు.కనీస సౌకర్యాలు,ప్లే గ్రౌండ్ లేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏపిఎస్ జేఏసీ నాయకులు శరన్ కుమార్,దుర్గ,మనోజ్,దాము,తెజేష్ నాయుడు,భార్గవ్ ,యూసఫ్ ఖాన్,రాకేష్,బెన్ని తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలపై ఇంటింటి ప్రచారం

రాజంపేట,(ప్రజా సీమ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల ప్రకారం రాజంపేట పట్టణంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.పట్టణంలోని 22వ వార్డు మన్నూరు అరుంధతి వాడ నందు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు ఆధ్వర్యంలో "ఇంటింటికీ కూటమి ప్రభుత్వం - సంక్షేమ విజయాలు" కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు గడప గడపకూ తిరుగుతూ కూటమి ప్రభుత్వం సాధించిన సంక్షేమ విజయాలను ప్రజలకు వివరించి చైతన్య పరిచారు. అలాగే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన పాంప్లెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో:క్లస్టర్ ఇన్చార్జ్: కొల్లి రెడ్డియ్య నాయుడుయూనిట్ ఇన్చార్జ్: గుగిల్ల చంద్రమౌళిబూత్ కన్వీనర్: ఎన్టీఆర్ కేశవబూత్ కో-కన్వీనర్: మందా వినోద్స్థానిక నేతలు సంటి వెంకటయ్య, మందా ధరణి, లేబాకు సుబ్రమణ్యం, బన్నీ, మన్నూరు సుబ్రమణ్యం, గోనిమూటి రెడ్డియ్య, గోనిమూటి రమణయ్య, మన్నూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున



పాల్గొన్నారు.

# తాటిపర్తి పుంత రోడ్డు కబ్జా..!

## -రైస్ మిల్లు యజమాని నిర్వాకం

## -మండిపడుతున్న రైతులు

కాకినాడ జిల్లా(ప్రజా సీమ )

గొల్లప్రోలు నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లు నిర్మించడమే కాకుండా పుంత రోడ్డుని సైతం ఆక్రమించడంపై వాహనదారులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గొల్లప్రోలు పట్టణ శివారు తాటిపర్తి పుంత రోడ్డు లో ఇటీవల జనసేన నాయకుడిగా చెప్పుకుంటూ చలామణి అవుతున్న ఒక వ్యక్తి రైస్ మిల్లును నిర్మించారు. ఈ మిల్లుకు పంచాయతీ పరంగా ఎటువంటి అనుమతులు లేనప్పటికీ అధికారులను ప్రలోభ పెట్టి ఏదో విధంగా రైస్ మిల్లు నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు.అయితే ఈ మిల్లుకు వెళ్లేందుకు సరైన రహదారి మార్గం లేదు.దారి లేదనే కనీస విషయాన్ని కూడా పట్టించుకోకుండా సంబంధిత శాఖల అధికారులు ఈ మిల్లుకు అనుమతులు ఎలా మంజూరు చేశారనే దానిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రైస్ మిల్లు నిర్మాణం పూర్తయినప్పటికీ సరైన దారి లేకపోవడంతో సదరు రైస్ మిల్లు యజమాని తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.మిల్లుకు దారి ఏర్పాటు చేసుకునే క్రమంలో తాటిపర్తి పుంత రోడ్డుతో పాటు, ఎంతో కీలకమైన ఏలేరు కాల్వ గర్భాన్ని సైతం రెండు మీటర్లకు పైగా ఆక్రమించి శాశ్వత రహదారిగా మార్చుకున్నాడు.ప్రభుత్వ ఆస్తులను, కాల్వలను ఈ విధంగా యథేచ్ఛగా కబ్జా చేయడంపై స్థానిక రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.పుంత రోడ్డు, కాల్వ గర్భం ఆక్రమణల వల్ల భవిష్యత్తులో సాగునీటి సరఫరాకు,వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని డిమాండ్ చేస్తున్నారు.నిబంధనలు ఉల్లంఘించి చేసిన ఆక్రమణలను తక్షణమే తొలగించి ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.





# ప్రత్యక్ష రాజకయాల్లోకి యువత రావాలి

## - రాజకీయలు అత్యంత ఖరీదుగా మారాయి

## - నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలి

## - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి

మదనపల్లె (ప్రజా సీమ) :

సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి సమావేశం స్థానిక ఎస్టియు కార్యాలయంలో సోమవారం నిర్వహిం చుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయాలు చాలా ఖరీదుగా మారిపోయాయని, రాజకీయాల్లోకి డబ్బున్న కోటీశ్వరులు పెద్దపెద్ద వ్యాపారస్తులు వస్తున్నారని,నేడు ఎన్నికలంటే కోట్ల రూపాయలతో కూడుకున్న వ్యవహారం అయిపోయిందని,ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాల్సిన రాజకీయ వ్యవస్థ నేడు వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయన్నారు .ఎమ్మెల్యేగా ఎన్నికల్లో నిలబడాలంటే కనీసం 50 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని,మున్సిపల్ కౌన్సిలరుగా పోటీ చేయాలంటే 30 లక్షల రూపాయలు ఖర్చయ్యే పరిస్థితి ఈ సమాజంలో నెలకొందన్నారు.ఇలాంటి పరిస్థితులు సమాజంలో నెలకొంటే ప్రజలకు నిస్వార్థంగా ఎందుకు సేవ చేస్తారని,ఈ రోజు ఎన్నికల రణరంగంలో పెట్టుబడిగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి,దానికి పదంతులు డబ్బులు వివిధ రకాలుగా సంపాదిస్తున్నారన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలు భారీగా పెరిగాయని,పట్టణాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు త్రాగునీరు,వ్యవసాయానికి సాగునీరు లేదని,ప్రధాన రహదారులు అన్ని,ప్రమాదకరంగా మారాయని, ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి కేంద్రా లుగా మారిపోయాయన్నారు.ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితులు సమాజంలో




ఉన్నప్పుడు,సామాజిక స్పృహ కలిగిన,సమాజ మార్పు కోరుకునే యువకులు,మేధావులు ప్రత్యక్ష రాజకీయాలలోకి రావాలని సిపిఐగా యు వతను ఆహ్వానిస్తున్నామన్నారు.సమాజాన్ని దోపిడీదారుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాధవ్,తిరుమలప్ప, రెడ్డి శేఖర్,విజయన్,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వానికి రెండేళ్లు.అభివృద్ధి, సంక్షేమంతో ప్రజల ముంగిటకు కూటమి ప్రభుత్వం.

ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఆగస్టు 3 ప్రజా సిమా ప్రతినిధి:



పెద్దవరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వ విజయాలను వివరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.ప్రజలకు కరపత్రాల పంపిణీ.నందిగామ నియోజకవర్గ అభివృద్ధి ప్రగతిని వివరించిన ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిరహించిన 'మంచి ప్రభుత్వానికి రెండేళ్లు' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రతి ఇంటికీ అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.అదేవిధంగా నందిగామ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, మౌలిక వసతులు, రైతు సంక్షేమం తదితర రంగాల్లో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేశారు.ప్రజల ఆశీస్సులు, సహకారంతో నందిగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా 'మంచి ప్రభుత్వానికి రెండేళ్లు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ , కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు

ప్రజాసీమ

# రాజంపేట చైర్మన్ గిరి "బీసీ"కేనా ?






### ఓసీల మధ్య పోరు తగ్గించే ప్రయత్నమా

### మున్సిపల్ పోరుకు పక్కా ప్రణాళికతో ముందుకి

### బీసీ మంత్రాన్ని పఠించనున్న టిడిపి,,

### బీసీ వైపు గానే అడుగులు వేస్తున్నట్లు సంకేతాలు

**ఏపీ బ్యూరో (ప్రజాసీమ):**

బీసీల పార్టీగా చెప్పుకునే తెలుగుదేశం పార్టీ ఈసారి రాజంపేట మున్సిపాలిటీ చైర్మన్ గిరి కూడా బీసీలకే అప్పచెప్పేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు సమాచారం. ఎందుకంటే రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పార్టీలలోనూ ఓసి నాయకుల పెత్తనమే ఎక్కువ. తెలుగుదేశం పార్టీలో కమ్మ,బలిజ, క్షత్రియ నాయకులు రాజంపేట మున్సిపల్ చైర్మన్ పీఠం ఆశిస్తున్నారు. అలాగే వైసిపిలో కూడా రెడ్డి సామాజిక వర్గం ఇప్పటికే మున్సిపల్ పీఠంపై కూర్చొని ఉన్నారు. ఇక బిజెపి చూసినా, జనసేన చూసినా ఓసి నాయకుల పెత్తనం ఎక్కువ. ముఖ్యంగా రాజంపేట మున్సిపల్ చైర్మన్ పీఠం ఓసి కి కేటాయిస్తే అటు వైఎస్ఆర్సిపి పార్టీ నుండి కూడా బలమైన నేతలు బరిలో ఉండే అవకాశం ఉండడం, ఇటు కూటమి పార్టీలో ఓసి నాయకుల మధ్య చైర్మన్ గిరి కోసం కుమ్ములాటలు మొదలై మొదటికే మోసం వచ్చే అవకాశం ఉండడంతో ఈ వ్యవహారాన్ని అంతా క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పార్టీ తమకు ఎప్పటినుండో అండదండలుగా ఉన్న బీసీలకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆలోచనలో ఉన్నట్టు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**బీసీ నేతల కోసం వెతుకులాట,,**

ఒకవేళ రాజంపేట మున్సిపల్ పీఠం బీసీలకు కేటాయిస్తే బలమైన ఆర్థిక అంగ బలం ఉన్న బీసీ నేతల వైపు కూటమి పార్టీలో దృష్టి సారించాయి. ఎందుకంటే రాజంపేట మున్సిపాలిటీలో ఓసి సామాజి వర్గానికి చెందినవారు అనేకమంది బలమైన నేతలుగా ఉన్నారు. కానీ బీసీ నేతలకు అవకాశం వచ్చే పరిస్థితి ఉండడంతో ఇప్పటి నుండే అటువంటి నేతలను మున్సిపల్ సమరానికి సిద్ధం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**అందరివాడు ఎవరో**

రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో ఒకవేళ బీసీ మంత్రం పటిస్తే మరి అందరిని కలుపుకుపోయే అందరి వాడు ఎవరా అని కూటమి పార్టీలో చర్చ మొదలైంది. ఎందుకంటే మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులకు ఆర్థికంగా సహాయం అందిస్తూ కూటమిలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తల ఆమోదం పొందగలిగిన నేతకు ఈ అవకాశం లభించే పరిస్థితి ఉండడంతో అలాంటి అందరి వాడి కోసం ఓటమిలో వెతుకులాట మొదలైంది. అలాగే రాజకీయాలు అంటే మన ఓటే కాదు అవతలి వారి ఓటు కూడా వేయించుకోగలిగిన నాయకుడైతే రాజంపేట మున్సిపాలిటీలో కూటమి జెండా ఎగిరే అవకాశం ఉండడంతో అటు ప్రభుత్వము ఉన్న అనుకూలత, ఇటు బీసీ మంత్రం తో పాటు కూటమిలో ఉన్న అన్ని ఓసి కులాల మద్దతు లభిస్తే రాజంపేట మున్సిపాలిటీ పీఠంపై బీసీ అభ్యర్థి చైర్మన్ గా నిలబడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరి చూడాలి ఏ పార్టీ బీసీ అభ్యర్థి మున్సిపల్ పీఠంపై కూర్చుంటారో తెలియదు కానీ రాజంపేట మున్సిపల్ చైర్మన్ గిరి మాత్రం బీసీ అభ్యర్థికి దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు సమాచారం.

# గ్లాస్గో రెస్టారెంట్ క్షమాపణలు..



కశ్మీర్?, ఈశాన్య రాష్ట్రాలు లేకుండా నాప్?కిన్?పై భారత మ్యాప్?ను ముద్రించిన గ్లాస్గో రెస్టారెంట్? సోమవారం క్షమాపణలు చెప్పింది. అంతేకాదు తమ లోగోను మారుస్తామని ప్రకటించింది. క్షమాపణలు చెప్పిన వెంటనే, సదరు రెస్టారెంట్? తన ఇన్?స్టాగ్రామ్ ఖాతాను డిలీట్ చేసింది. భారత బాక్సర్? లవ్లీనా బోర్గొహైన్? ఆ రెస్టారెంట్? లోగోపై భారతదేశ మ్యాప్ తప్పుగా ఉందని, కశ్మీర్?తోపాటు ఈశాన్య రాష్ట్రాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో సదరు రెస్టారెంట్ ఈ దిద్దుబాటు చర్యలు తీసుకుంది. కామన్వెల్త్ గేమ్స్?లో 10 పతకాలు (7 స్వర్ణాలు, 3 రజతాలు) సాధించిన భారత బాక్సింగ్ బృందం 'మిస్టరర్ సింగ్స్? ఇండియా, ది హోమ్ ఆఫ్ కర్రీ' అనే రెస్టారెంట్?కు వెళ్లింది. అయితే ఆ రెస్టారెంట్?లోని నాప్?కిన్?పై ముద్రించిన భారత మ్యాప్?లో ఈశాన్య రాష్ట్రాలు లేవని బాక్స్? లవ్లీనా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.మరో విషయం ఏమిటంటే, ఆ నాప్?కిన్?పై ముద్రించిన ఇండియా మ్యాప్?లో కశ్మీర్ కూడా లేదు. ?దీనిపై భారత బాక్సింగ్ ఫెడరేషన్ మండిపడింది. తర్వాత ఈ మ్యాప్ వివాదంపై స్కాట్లాండ్?లోని భారత ఎంబసీ కూడా స్పందించింది. ఒలింపిక్ పతక విజేత లవ్లీనా బోర్గొహెయిన్ మహిళల 75 కేజీల విభాగంలో రజత పతకాన్ని తన ఖాతాలో వేసుకున్న విషయం తెలిసిందే. ఆమె అసంపూర్తి భారత మ్యాప్?పై వ్యక్తం చేసిన అభ్యంతరానికి భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) అధ్యక్షుడు అజయ్ సింగ్ మద్దతు ప్రకటించారు. ఆ నాప్కిన్స్‌పై ముద్రించిన మ్యాప్‌లో కేవలం ఈశాన్య రాష్ట్రాలే కాకుండా, కశ్మీర్ కూడా లేదని మండిపడ్డారు. భారతదేశ పటాన్ని తప్పుల తడకగా ముద్రించడం, ప్రదర్శించడంపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే సదరు రెస్టారెండ్? యాజమాన్యం ఆ తప్పును సరిదిద్దుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భారత నిజమైన సరిహద్దులు స్పష్టంగా తెలిసేలా ఇండియా మ్యాప్?ను వెంటనే సరిచేయాలని ఆయన కోరారు. సోషల్ మీడియాలోనూ సదరు రెస్టారెంట్?పై విమర్శల వర్షం కురిసింది. దీనితో సదరు రెస్టారెంట్? తాజాగా క్షమాపణలు చెప్పడంతోపాటు తమ ఇన్?స్టాగ్రామ్ ఖాతాను డిలీట్ చేసింది. లోగోను కూడా మారుస్తామని ప్రకటించింది. "మా భారతీయ వారసత్వం, మూలాల పట్ల 'మిస్టర్ సింగ్స్ ఇండియా ' ఎంతో గర్వపడుతుంది. దాదాపు 32 ఏళ్లుగా మేము భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్నవారికి సేవలు అందిస్తున్నాం. మేము భారతదేశపు తప్పుడు మ్యాప్?ను ప్రదర్శించినందుకు బేషరతుగా క్షమాపణలు కోరుతున్నాము. దీనిని సరిదిద్దడానికి మేము తక్షణ చర్యలు తీసుకంటాం. మరోసారి మా హృదయపూర్వక క్షమాపణలు. మేము ఎవరినీ బాధపెట్టాలని అనుకోలేదు. పైగా భారతీయ బృందానికి గర్వంగా సేవ చేయాలని అనుకుంటున్నాము" అని సదరు రెస్టారెంట్ పేర్కొంది. "సరైన మ్యాప్?తో మేము లోగోను మారుస్తాం. కామన్వెల్త్ గేమ్స్?లో అద్భుతమైన విజయాలు సాధించిన తర్వాత టీమ్ ఇండియాకు సేవ చేయడం మాకు దక్కిన గొప్ప గౌరవం, అదృష్టం. క్రీడాకారులు, అతిథులు అందరూ ఆ సాయంత్రాన్ని ఎంతగానో ఆస్వాదించారు. ఈ జ్ఞాపకాలు మాకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి" అని సదరు రెస్టారెంట్? ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది.



## డబ్ల్యూఎఫ్ఐ మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్‌కు రిలీఫ్

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియామాజీ చీఫ్, బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు ఢిల్లీ కోర్టులో భారీ ఊరట లభించింది. ఆరుగురు మహిళా రెజ్లర్ల ఫిర్యాదు మేరకు నమోదైన లైంగిక వేధింపుల కేసులో బ్రిజ్ భూషణ్‌తోపాటు.. డబ్ల్యూఎఫ్ఐ అసిస్టెంట్ సెక్రటరీగా పని చేసిన వినోద్ తోమర్‌లను ఢిల్లీ న్యాయస్థానం నిర్దోషులుగా తేల్చింది. ఢిల్లీ రోజ్ అవెన్యూ కోర్టులో అడిషనల్ చీఫ్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ అశ్విని పన్వార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయస్థానం గురువారం తన తుది తీర్పును రిజర్వ్ చేసింది. మహిళా రెజ్లర్ల ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు బ్రిజ్ భూషణ్‌పై 2023 జూన్ 15న ఛార్జ్‌షీట్ నమోదు చేశారు. ఐపీసీ 354, 354ఏ, 354డీ, 506 సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. 2024 మే నెలలో బ్రిజ్ భూషణ్‌పై లైంగిక వేధింపులు, నేరపూరిత బెదిరింపుల కింద అభియోగాలు నమోదు చేయాలని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. అయితే ఆరుగురు ఫిర్యాదుదారుల్లో ఒకరు చేసిన ఆరోపణల నుంచి ఆయనకు విముక్తి కల్పించింది. డబ్ల్యూఎఫ్ఐ మాజీ అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌పైనా అభియోగాలు నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణ సమయంలో బ్రిజ్ భూషణ్, తోమర్ ఇద్దరూ బెయిల్ మీద బయట ఉన్నారు. మూడేళ్ల క్రితం భారత ప్రముఖ రెజ్లర్లు బ్రిజ్ భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ.. నిరసనలు చేపట్టడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలనే డిమాండ్‌తో రెజ్లర్లు చేపట్టిన ఆందోళన అప్పట్లో దేశ ప్రజల దృష్టిని ఆకర్షించింది. రెజ్లర్లపై వేధింపులకు పాల్పడేందుకు తన లభించిన ప్రతి అవకాశాన్ని బ్రిజ్ భూషణ్ ఉపయోగించుకున్నాడని ఢిల్లీ పోలీసులు 2023 సెప్టెంబర్లో కోర్టుకు తెలిపారు. తాజాగా కోర్టు తీర్పు అనంతరం బ్రిజ్ భూషణ్ మీడియాతో మాట్లాడారు. తాను ఏ తప్పు చేయలేదని, తనపై కుట్ర పన్నారని తాను మొదటి నుంచి చెబుతున్నానని.. తాను తప్పు చేశానని తేలితే తనకు తానుగా ఉరి వేసుకుంటానని మొదటి రోజు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కోర్టు తనను నిర్దోషిగా తేల్చిందని.. ఇది తనకు, తన అనుచరులకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ రోజు తనకు ఎంతో సంతోషకరమైన రోజని ఆయన తెలిపారు. హక్కుల ఉల్లంఘనకు గురి అవుతోన్న జూనియర్ అథ్లెట్ల కోసం తాము పోరాడామని బ్రిజేష్ చెప్పుకొచ్చారు.

# టీమిండియా సరికొత్త టెస్ట్ మిషన్

## ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్న శ్రీలంక పర్యటన-ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసుపై దృష్టి



జింబాబ్వే పర్యటన తర్వాత భారత జట్టుకు కొన్ని రోజుల పాటు విరామం దొరికింది. ఈ బ్రేక్ అనంతరం భారత క్రికెట్ జట్టు మళ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌పై దృష్టి సారించింది. ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్న శ్రీలంక పర్యటనతో టీమిండియా సరికొత్త టెస్ట్ మిషన్‌ను ప్రారంభించనుంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నాయకత్వంలోని భారత జట్టుకు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్ అత్యంత కీలకంగా మారింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉన్న భారత్ ఖాతాలో ఇంకా తొమ్మిది టెస్టులు మిగిలి ఉన్నాయి. ఇందులో శ్రీలంకతో 2 టెస్టులు, న్యూజిలాండ్ పర్యటనలో 2 టెస్టులు, ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగే 5 టెస్టుల సిరీస్ ఉన్నాయి. ఈ తొమ్మిది మ్యాచ్‌లలో కనీసం 7 నుంచి 8 మ్యాచ్‌లు గెలిస్తేనే టాప్-2లో నిలిచి ఫైనల్ అర్హత సాధించే అవకాశాలు సజీవంగా ఉంటాయి. ప్రస్తుతం ఈ రేసులో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్లు ముందంజలో ఉన్నాయి.కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గంభీర్ నేతృత్వంలోని టీమిండియా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్‌లలో ఓటములను చవిచూసింది. దీంతో ఆయన కోచింగ్ సామర్థ్యంపై పలు ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇదే అంశంపై భారత మాజీ వికెట్ కీపర్, వ్యాఖ్యాత దీప్ దాస్‌గుప్తా స్పందిస్తూ.. గంభీర్‌కు ఇది నిప్పులాంటి పరీక్ష అని వ్యాఖ్యానించారు."జట్టు ఆశించిన స్థాయిలో రాణించనప్పుడు హెడ్ కోచ్, కెప్టెన్, మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించడం సహజం. 2011-12 తర్వాత మనం స్వదేశంలో సిరీస్ కోల్పోవడమే కాకుండా, న్యూజిలాండ్‌తో వరుస ఓటములను చూశాం. గత మూడు సిరీస్‌లలో రెండింటిని కోల్పోయాం కాబట్టి ఒత్తిడి ఉండటం ఖాయం. అయితే గంభీర్, శుబ్‌మన్ గిల్‌లతో పాటు భారత ఆటగాళ్లకు ఒత్తిడిని ఎలా జయించాలో బాగా తెలుసు" అని ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దాస్‌గుప్తా పేర్కొన్నారు. జట్టులో జరుగుతున్న మార్పులపై దాస్‌గుప్తా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. "న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ నుంచి జట్టులో మార్పుల ప్రక్రియ ప్రారంభమైంది. అయితే ఈ మార్పులు ఏ దిశగా సాగుతున్నాయనే దానిపై నాకు కాస్త అయోమయం ఉంది. జట్టు ప్రయాణిస్తున్న తీరుపై స్పష్టమైన అవగాహన కనిపించడం లేదు" అని ఆయన అన్నారు.ముందున్న కఠినమైన పర్యటనల గురించి హెచ్చరిస్తూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో టీమిండియాకు ఏ టెస్టు సిరీస్ కూడా తేలికైంది కాదు. ముఖ్యంగా శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనలు ఎల్లప్పుడూ సవాల్‌తో కూడుకున్నవే. మిగిలిన 9 టెస్టుల్లో కనీసం 7 మ్యాచ్‌లు గెలవడం అంత సులభం కాదు. గత మూడు సిరీస్‌లలో రెండింటిని కోల్పోయిన నేపథ్యంలో ఏ ప్రత్యర్థినీ, ఏ పరిస్థితినీ తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు" అని దాస్‌గుప్తా ముగించారు.

ప్రజాసీమ

# ఎల్లమ్మలో పర్షిగా దేవిశ్రీప్రసాద్ లుక్ విడుదల

దిల్ రాజు సమర్పణలో, 'రాక్‌స్టార్' దేవి శ్రీ ప్రసాద్, వేణు యెల్దండి, శిరీష్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 'ఎల్లమ్మ' నుంచి పర్షిగా దేవి శ్రీ ప్రసాద్ ఫస్ట్ లుక్ రిలీజ్ అయ్యింది. బలగంతో క్రేజ్ సంపాదించుకున్న దర్శకుడు వేణు యెల్దండి మరో ప్రతిష్టాత్మక చిత్రం ఎల్లమ్మను నిర్మిస్తున్నాడు. గతకొంతకాలంగా ఎల్లమ్మపై అనేక ఊహాగానాలకు తెరదించుతూ.. దేవిశ్రీప్రసాదన్‌ను హీరోగా ఎంపిక చేశారు. ఇందులో పర్షిగా అతను లుక్‌ను విడుదల చేశారు.




# వారణాసి కథలో భారీ బలముందు

## అందుకే ఐమ్యాక్స్ ఫార్మాట్ ఎంచుకున్నా

## దర్శకధీరుడు జక్కన్న వెల్లడి

స్టార్ హీరో మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ 'వారణాసి'లో ప్రియాంక చోప్రా కథానాయిక. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. టైమ్ ట్రావెల్ కథాంశం, భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీకి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను జక్కన్న పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్నేషనల్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'వారణాసి' ప్రస్తుత పరిస్థితితో పాటు, ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఇప్పటికే 'వారణాసి' 80 శాతం షూటింగ్ పూర్తయింది. ఇంకా 20శాతం ఉంది. ఈ సినిమాకు సంబంధించి కీలక సన్నివేశాలు, యాక్షన్ సీక్వెన్స్ పూర్తి చేశాం. మిగిలినవి చిన్న చిన్న సన్నివేశాలే. 2022 నుంచి 'వారణాసి' కథను డెవలప్ చేయడం మొదలు పెట్టాం. అంటే దాదాపు నాలుగున్నరేళ్లు పట్టిందని వివరించారు. వారణాసి' గురించి అన్నీ ఇప్పుడే చెప్పలేం. 'ఇండియానా జోన్స్' అంటే నాకు చాలా ఇష్టం. ఆ కథ, హీరో చేసే సాహసాలు చిన్న పిల్లలకు నచ్చుతాయి. నాకూ సరదాగా అనిపిస్తాయి. కథ, దాని నేపథ్యం తెలియకుండా ప్రేక్షకులు సినిమాను ఆస్వాదించలేరని నా అభిప్రాయం. అందుకే 'వారణాసి'కి సంబంధించి వీడియో ప్రత్యేకంగా ఉండేలా గ్లింప్స్‌ను విడుదల చేశాం. దీన్ని మీరు పరిశీలిస్తే, కథ వారణాసిలో మొదలై అంటార్కిటికా, ఆఫ్రికాల్లో ప్రయాణించి రామాయణ కాలానికి తీసుకెళ్తుంది. మళ్లీ వారణాసికి తీసుకొస్తుందన్నారు. ఇక ఈ కథలో ఉన్న భారీదనమే ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో తీయడానికి కారణం. అంటార్కిటికాలో 300 అడుగులకు పైగా ఉన్న భారీ మంచు కొండ, రామాయణంలోని భారీ వానర సేన ఇలా ఎన్నో కీలక సన్నివేశాలు ఇందులో ఉన్నాయి. అవన్నీ అద్భుతంగా, విశాలంగా చూపించాలంటే ఐమ్యాక్స్ సరైనదనిపించింది. దీని వల్ల సినిమాకు అదనపు హంగు జోడించినట్లైందన్నారు. ఐమ్యాక్స్ కెమెరాలను పూర్తిగా వాడిన దర్శకుడు క్రిస్టఫర్ నోలన్. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నోలన్‌ను నేనెప్పుడూ కలవలేదు. హాలీవుడ్ సినిమాలంటే నాకు ఆసక్తి. చిన్నప్పటి నుంచి వాటిని చూస్తూ పెరిగాను. ఆ ప్రభావం నా సినిమాలపై ఉంటుంది. నా సినిమాలను హాలీవుడ్ చిత్రాలతో పోలుస్తుంటారు. అందుకు నేనెప్పుడూ ఇబ్బంది పడనని అన్నారు. గత చిత్రానికి భిన్నంగా జక్కన్న 'వారణాసి'ని పరుగులు పెట్టిస్తున్నట్లు తాజా అప్‌డేట్ చూస్తే అర్థమవుతోంది. ఒకవైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా చేస్తున్నారు. పలు అంతర్జాతీయ వీఎఫ్‌ఎక్స్ కంపెనీలు ఈ సినిమా కోసం పనిచేస్తున్నాయి. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్. నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ మూవీని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# ఇరుముడి నుంచి యాలాలో.. యాలాలో పాట విడుదల

## 21న విడుదలకు సిద్ధం అవుతున్న చిత్రం

మాస్ మహారాజా రవితేజ హీరోగా, కుటుంబ కథా చిత్రాల దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఇరుముడి' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ ఎమోషనల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రమోషన్లను మేకర్స్ వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో చిత్రం నుంచి రెండో సింగిల్ 'యాలాలో యాలాలో.. వెన్నెల్లో ఎన్నెన్ని ముచ్చట్లో..' అనే మధురమైన ఫ్యామిలీ మెలోడీని విడుదల చేశారు. కుటుంబ బంధాలు, ఆప్యాయత, భావోద్వేగాలను ప్రతిబింబించేలా రూపొందిన ఈ పాట తొలి వినికిడిలోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ పాటకు ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ హృదయాన్ని హత్తుకునే సాహిత్యం అందించగా, సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ తన మెలోడీ స్వరాలతో పాటను మరింత అందంగా తీర్చిదిద్దారు. విడుదల చేసిన పోస్టర్‌లో రవితేజ తన కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా కనిపించడం సినిమా భావోద్వేగ నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇప్పటికే విడుదలైన తొలి పాట 'ఇరుముడి కట్టు' భక్తి గీతంగా మంచి ఆదరణ పొందింది. యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలిచిన ఆ పాట తర్వాత ఇప్పుడు 'యాలాలో యాలాలో'తో సినిమా మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. 'ఇరుముడి'లో రవితేజ ఇప్పటివరకు చేయని ఓ విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం చెబుతోంది. తండ్రీ?కూతుళ్ల అనుబంధాన్ని ప్రధానాంశంగా తీసుకున్న ఈ కథలో అయ్యప్ప స్వామి దీక్షకు కూడా కీలక ప్రాధాన్యం ఉంది. తన కూతురి కోసం జీవితాన్ని మార్చుకునే ఓ తండ్రి ప్రయాణాన్ని భావోద్వేగభరితంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో సినిమా విడుదల తేదీపై వస్తున్న ఊహాగానాలకు కూడా మేకర్స్ తెరదించారు. ముందుగా ప్రకటించినట్లుగానే ఆగస్టు 21న 'ఇరుముడి' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుందని అధికారికంగా స్పష్టం చేశారు. కుటుంబ అనుబంధాలు, ఆధ్యాత్మికత, మాస్ యాక్షన్ అంశాల సమ్మేళనంగా రూపొందుతున్న 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే నమ్మకంతో అభిమానులు ఎదురుచూస్తున్నారు.




# నితిన్ హీరోగా నాని మూవీ

## అలియాస్ రుక్మిణీ అనే టైటిల్




హీరోగా వరుస విజయాలతో దూసుకుపోతూనే, అభిరుచి గల చిత్రాలను నిర్మిస్తూ నిర్మాతగానూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు నేచురల్ స్టార్ నాని. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తాజాగా నాని సమర్పణలో హీరో నితిన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న కొత్త చిత్రానికి 'అలియాస్ రుక్మిణీ ' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి యువ దర్శకుడు మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. కథలో కొత్తదనం, ఆసక్తికరమైన కాన్సెప్ట్ ఉన్నట్లు టైటిల్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ హింట్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ వీడియోకు నాని అందించిన వాయిస్ ఓవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్లింప్స్ ప్రారంభంలో నితిన్ ఇంజినీరింగ్ పుస్తకాల మధ్య నిద్రపోతూ కనిపిస్తాడు. అయితే అతని ముందు కనిపించే పుస్తకాల పేర్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. 'గరం గోపాల్', 'ఆమెకు ఆమెంటే ఇష్టం', 'వత్రం వెంకన్న' వంటి వినూత్న శీర్షికలతో ఉన్న పుస్తకాలను చూపిస్తూ వాటి రచయితగా 'రుక్మిణి' అనే పేరును ప్రస్తావిస్తారు. దీంతో ఈ రుక్మిణి ఎవరు? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరుగుతుంది. ఆ సమయంలో నాని వాయిస్ ఓవర్‌లో రుక్మిణి గురించి వివరిస్తుండగా, చివర్లో నితిన్ 'ఆమె నా భార్య' అని చెప్పడం గ్లింప్స్‌కు ఆసక్తికర ముగింపునిచ్చింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమా కథపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. 'అలియాస్ రుక్మిణి' అనే టైటిల్ వెనుక ఉన్న రహస్యం ఏమిటి? రుక్మిణీ పాత్ర కథలో ఎంత కీలకమనే అంశాలపై చర్చ మొదలైంది. నితిన్ కెరీర్‌లో ఇది మరో విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రం అని తెలుస్తోంది. రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో పాటు ఒక ప్రత్యేకమైన కాన్సెప్ట్‌ను ఈ సినిమాలో మేకర్స్ చూపించబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది. నాని సమర్పణలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. గతంలో నాని నిర్మాణంలో వచ్చిన పలు చిత్రాలు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకాదరణ కూడా పొందాయి. దీంతో 'అలియాస్ రుక్మిణి' కూడా కంటెంట్ ఆధారిత చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. త్వరలోనే హీరోయిన్, ఇతర నటీనటులు, విడుదల తేదీకి సంబంధించిన పూర్తి వివరాలను చిత్రబృందం ప్రకటించనుంది. టైటిల్ గ్లింప్స్‌తోనే ఆసక్తిని పెంచిన 'అలియాస్ రుక్మిణి' ప్రేక్షకులను ఏ స్థాయిలో అలరిస్తుందో చూడాలి.

# దంపతుల మధ్య అనురాగం నిత్యనూతనం

## విశ్వనాథ్ అండ్ సన్స్ హీరో సూర్య




ప్రముఖ నటుడు సూర్య, మమితా బైజు ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 14న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ఆడియో విడుదల వేడుకలో హీరో సూర్య ప్రేమ, పెళ్లి, దంపతుల మధ్య పరస్పర గౌరవం గురించి మాట్లాడారు. ప్రేమ అనేది పెళ్లితో ముగిసిపోయేది కాదు. బంధంలో అనురాగం ప్రతిరోజూ వ్యక్తమవ్వాలి. భాగస్వామిని జీవితాంతం ప్రతి రోజూ ప్రేమిస్తూనే ఉండాలి. ఆమెతో 20 ఏళ్లు గడిపినా కూడా ప్రేమ తగ్గకూడదు. ఎప్పుడూ ఒకరికొకరు గౌరవించుకోవాలి. వయసు పెరిగే కొద్దీ మనుషుల్లో మార్పులు సహజం. 25, 30 ఏళ్ల వయసులో ఉండే ఆలోచనలు, ప్రాధాన్యతలు తర్వాత మారిపోతాయి. జీవితం ఎలా ఉన్నా.. మన భాగస్వామిపై ఉండే ప్రేమ, ఆప్యాయత మాత్రం ఎప్పటికీ మారకూడదని చెప్పారు. సమాజంలో, కుటుంబంలో మహిళల పాత్రను, వారి త్యాగాలను సూర్య ప్రస్తావించారు. 'ప్రతి కుటుంబంలో పురుషుడి కంటే మహిళలు ఎక్కువ కష్టపడతారు.

# అతీంద్రియ శక్తుల కథ...అగధ-14 రిలీజ్‌కు రెడీ అవుతున్న చిత్రం




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు మరో విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న మిస్టికల్ థ్రిల్లర్ 'అగధ' ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తుండగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్నారు. ఆగస్టు 14న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. అందులో భాగంగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను థ్రిల్లింగ్ ప్రపంచంలోకి తీసుకెళ్తోంది. ట్రైలర్ ప్రారంభం నుంచే మిస్టరీ, ఆధ్యాత్మికత, మంత్ర తంత్రాల నేపథ్యాన్ని ఆసక్తికరంగా పరిచయం చేశారు. 'మంత్ర తంత్ర విద్యలకు అందని శక్తి ఉంది? దాని గురించి నాకు తెలియాలి' అంటూ కామాక్షి భాస్కర్ల చెప్పే డైలాగ్ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమాలో అతీంద్రియ శక్తులు, రహస్యాల చుట్టూ తిరిగే కథ ఉండబోతుందనే సంకేతాలు ఇచ్చారు. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ ట్రైలర్‌కు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఉత్కంఠను పెంచేలా ఎంఎస్ రాజు కథనాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. మిస్టరీతో పాటు భావోద్వేగాలు, సస్పెన్స్ అంశాలను సమతూకంగా మేళవించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కామాక్షి భాస్కర్ల తన పాత్రలో ఎంతో ఎమోషన్‌ను ప్రదర్శించగా, శ్రవణ్ రెడ్డి కూడా కథలో కీలకమైన పాత్రలో ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు. వీరితో పాటు ఇతర నటీనటులు కూడా కథకు తగ్గట్టుగా తమ పాత్రలకు న్యాయం చేసినట్లు ట్రైలర్ ద్వారా అర్థమవు తోంది. ఎంఎస్ రాజు గతంలో కుటుంబ కథా చిత్రాలు, ప్రేమకథలతో విజయాలు అందుకున్నప్పటికీ, ఈసారి పూర్తిగా భిన్నమైన జానర్‌ను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. అతీంద్రియ శక్తులు, మంత్ర తంత్రాలు, పురాతన రహస్యాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందనే నమ్మకంతో చిత్రబృందం ఉంది. ఇప్పటికే ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. విజువల్స్, కాన్సెప్ట్, కామాక్షి భాస్కర్ల నటనపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma